క్లుప్తంగా

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె


సమ్మెలో జీపీ కార్మికులు

కేశంపేట: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం 18వ రోజుకు చేరింది. ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలను అందించాలని ఈ సందర్భంగా జీపీ కార్మికులు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన కారోబార్లకు సహాయ పంచాయతీ కార్యదర్శి హోదాను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రాంచంద్రయ్య, రవి, పారేష, యాదయ్య, చంద్రయ్య, పద్మ, అలివేల, నర్సమ్మ, సాయమ్మ, బాలయ్య పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీ పత్రం అందజేస్తున్న చంద్రశేఖర్

షాద్‌నగర్: సీఎం సహాయనిధి నిరుపేదలకు అండగా ఉంటుందని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని విఠ్యాలకు గున్న రాంచందయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం చేయాలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి నుంచి రూ.2.50లక్షల మంజూరు చేయించారు. మంజూరైన ఎల్‌ఓసీ పత్రాన్ని ఆదివారం చంద్రశేఖర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వాహబ్, నర్సింలు, మెయినోద్దీన్, రమేష్, విజేందర్, శ్రీహరి, లింగం, నర్సింలు, రవి, గిరయ్య, శివ పాల్గొన్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణం


పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

కేశంపేట: మండలంలోని వేములనర్వలో యాచారం శ్రీకాంత్‌రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా అతని కుటుంబ సభ్యులు బస్టాండ్ నిర్మాణానికి ముందుకువచ్చారు. ఆదివారం శిథిలావస్థకు చేరిన బస్టాండ్ రేకులను తొలగించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం త్వరలోనే బస్టాండ్‌ను పూర్తి చేసి అందుబాటులోకి తేస్తామని వారు చెప్పారు. కార్యక్రమంలో జగన్మోహన్‌రెడ్డి, పర్వాత్‌రెడ్డి, మనోహర్‌గౌడ్, గోపాల్‌గౌడ్, గిరి, రాజు, మల్లేష్, కృష్ణ, శ్రీశైలం, శ్రవణ్, మురళి, ఎల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య


సమావేశంలో మాట్లాడుతున్న జంగయ్య

షాద్‌నగర్: గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య సూచించారు. ఆదివారం పట్టణంలోని యమ్మీ హోటల్‌లో సీపీఐ నియోజకవర్గ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని అన్నారు. గ్రామాల్లోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. తద్వారా పార్టీ బలోపేతం అవుతుందన్నారు. మణిపూర్‌లో జరిగిన జాతుల ఉద్యమంలో మహిళలను వివస్త్రను చేసి అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే, వర్షాలకు చాలా ప్రాంతాల్లో నిరుపేదల గుడిసెలు కూలిపోయాయని, రోడ్లు కూడా ధ్వంసమయ్యాయన్నారు. ఈ నెల 25న రోడ్లకు మరమ్మతులు చేయాలని పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పర్వతాలు, నాయకులు జంగయ్య, శ్రీను, గోవింద్ నాయక్, షకీల్, గడ్డం జంగయ్య, చెన్నయ్య, పవన్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం

జీపీ కార్మికులు 17రోజులుగా సమ్మె చేస్తుండడంతో గ్రామాలు చెత్తాచెదారంతో నిండి అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రజల ఇళ్లలోనే చెత్త పేరుకుపోయింది. హోటళ్ల నిర్వాహకులు, దుకాణాదారులు రోడ్ల పక్కన ఉన్న డంపర్ బిన్లలో వ్యర్థాలు వేస్తుండటంతో అవి నిండిపోయి రోడ్లపైకి వస్తున్నాయి. దీంతో సమీప ఇళ్లలో నివసించే ప్రజలు, వాహనదారులు దుర్గంధాన్ని భరించలేకపోతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పారిశుద్ధ్య లేమి తోడైతే విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి తమ డిమాండ్ల సాధనకు సానుకూలంగా స్పందించాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- సమ్మెలో పంచాయతీ కార్మికులు
- పడకేసిన పారిశుద్ధ్య నిర్వహణ
- పట్టించుకోని అధికారులు


మొయినాబాద్: సురంగల్ రోడ్డులో పేరుకుపోయిన చెత్త

చేవెళ్ల: గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకు దిగడంతో గ్రామాల్లో చెత్త పేరుకుపోయింది. చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ మండలాలకు చెందిన జీపీ కార్మి కులు సమ్మె చేస్తున్నారు. దీంతో పారిశుద్ధ్య సమస్య తీవ్రమైంది. వర్షాలు పడుతుండడంతో రోడ్లపై మురుగునీరు పారుతుంది. ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే కార్మికులు లేకపోవడంతో ఇళ్లలో చెత్త చెదారం పెరుకుపోతోందని ప్రజలు వాపోతున్నారు.

చేవెళ్ల మండలంలో....

మండలంలో మొత్తం 37 పంచాయతీలు ఉన్నాయి. దాదాపు 120 మందికి పైగా కార్మికులు ఉన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీ కార్మికుల చేత ప్రతి రోజు చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులు చేపడుతుంది. పల్లె ప్రగతి కార్యక్రమాలతో సైతం గ్రామాలు శుభ్రంగా మారుతున్నాయి. అయితే, ప్రస్తుతం కార్మికులు 17 రోజులుగా సమ్మె చేస్తుండడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. చెత్త సేకరణకు కార్మికులు రాకపోవడంతో ఇళ్లలోనే చెత్త పెరుకుపోతుంది. గ్రామాల్లో డ్రైనేజీ సమస్యలు ఉన్న చోట పట్టించుకునే వారు లేకపోవడంతో రోడ్లపైనే మురుగునీరు పారుతుంది. మండలంలోని ఆలూరు, అంతారం, బస్తేపూర్, మిర్జాగూడ, ఖానాపూర్, తదితర గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అసలే వానాకాలం వ్యాధులు బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.


చేవెళ్ల : ఆలూరులో ఓ కాలనీలో ఓపెన్‌గా ఉన్న మ్యాన్‌హోల్


కేశంపేట: రోడ్డు పక్కన పెరుకుపోయిన చెత్త

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: జీపీ కార్మికులు సమ్మెలో ఉండడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. గ్రామాల్లోని రోడ్ల పక్కన, వీధుల్లో చెత్తా చెదారం పేరుకుపోయింది. మొయినాబాద్ మండల కేంద్రంతో ఆయా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. అసలే వర్షాలు కురుస్తుండడంతో చెత్తా చెదారం పేరుకుపోయి గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాలువలు నిండిపోయినా శుభ్రం చేసేవారు లేరు. ఇదే పరిస్థితి కొనసాగితే రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పేరుకుపోతున్న చెత్త

మొయినాబాద్‌రూరల్: జీపీ కార్మికులు గత 17 రోజుల నుంచి సమ్మెలో పాల్గొంటుండటంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పేరుకుపోయింది. ఓపెన్ డ్రైనేజీ, మురుగు కాలువలు రోడ్లపై చెత్త, ఇళ్ల పక్కనే పిచ్చి మొక్కలు ఉండడంతో గ్రామాలు దుర్గంధంగా తయారయ్యాయి. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మికులు తెగేసి చెబుతున్నారు.

దుర్గంధ భరితంగా..

కేశంపేట: జీపీ కార్మికులు 18 రోజులగా నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు గాను 26 గ్రామాల్లో కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు. దీంతో గ్రామాల్లో చెత్త సేకరణ లేకపోవడంతో ప్రజలు రోడ్ల పైనే వేస్తున్నారు. దీంతో దుర్గంధం భరించలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎక్కడి చెత్త అక్కడే?

షాబాద్: తమ డిమాండ్లను సాధన కోసం పంచాయతీ కార్మికులు సమ్మెబాట పట్టారు. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులు నిలిచిపోయాయి. రోడ్లపై ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. వీధులు కంపు కొడుతున్నాయి. అసలే వర్షాకాలం. ఇప్పటికే వ్యాధులు ప్రబలుతున్నాయి. ఏటా ఈ సమయంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించేది. ఈ సారి అలాంటి చర్యలేవీ కనిపించడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే వ్యాధుల తీవ్రత పెరిగే అవకాశముందని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది.

జీతాలు చెల్లించాలి



జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి 010 పద్ధతిన ట్రెజరీ ద్వారా జీతాలను చెల్లించాలి. మల్టీపర్పస్ విధానం రద్దు చేసి, కనీస వేతనాలను అమలు చేయాలి. ప్రతి కార్మికుడికి పది లక్షల బీమా సౌకర్యం కల్పించాలి. తమ డిమాండ్లను పరిష్కారించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తాం.

– రాంచంద్రయ్య, జీపీ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

వేతనాలు పెంచాలి



పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి. అప్పటి వరకు సమ్మె నిర్వహిస్తాం. ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలి

– నర్సింహులు, పంచాయతీ కార్మికుడు తాళ్లపల్లి, షాబాద్ మండలం

ప్రభుత్వం విఫలం



ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రంగా విఫలమయ్యింది. 17రోజులుగా సమ్మె చేస్తుంటే తమను ఎవరూ పట్టించుకోవడం లేదు. గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదు. మా డిమాండ్లను ప్రభుత్వం ఒప్పుకోకపోతే సమ్మెను మరిత తీవ్రం చేస్తాం.

– బద్రీనాథ్, పంచాయతీ కార్మికుడు, మహారాజ్‌పేట్, శంకర్‌పల్లి

మణిపూర్ ఘటన దేశానికే సిగ్గుచేటు

బీఎస్పీ నాయకులు శ్రీశైలం, వెంకటేశ్


నిరసన తెలిపుతున్న బీఎస్పీ నాయకులు

షాబాద్: మణిపూర్‌లో మహిళలపై అత్యాచారానికి పాల్పడి, నగ్నంగా ఊరేగించిన ఘటన దేశానికే సిగ్గుచేటని బీఎస్పీ చేవెళ్ల అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కర్రె శ్రీశైలం, మండల అధ్యక్షుడు మల్లీ వెంకటేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ ఘటనలను నిరసిస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో గిరిజన సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని మోదీకి గత మూడు నెలలగా మణిపూర్‌ను సందర్శించడానికి సమయం దొరకలేదని ఎద్దేవా చేశారు.మణిపూర్ ఘటన ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చ విమర్శించారు. కుకీ గిరిజన వర్గానికి భద్రత కల్పించి, ఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మణిపూర్‌లో దారుణానికి పాల్పడిన నిందితులను ఉరితీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మున్నూరు కాపు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రవికుమార్, మహేందర్, ప్రవీణ్‌కుమార్, రఘు తదితరులున్నారు.

నిధులు మంజూరు చేయండి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న సంఘం సభ్యులు

శంకర్‌పల్లి: మేరు సేవా సమితి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆ సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలో తమ సంఘానికి 7–122–ఏ–1లో స్థలం ఉందని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మున్సిపల్ ఏఈతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. సంఘం భవన నిర్మాణం కోసం నిధులను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో శంకర దాసమయ్య మేరు సేవా సంఘం అధ్యక్షుడు రవికుమార్, ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, సంయుక్త కార్యదర్శి నాగలింగం, కోశాధికారి సంతోష్, కార్యనిర్వాహక సభ్యులు యుగేంధర్, బద్రికుమార్ పాల్గొన్నారు.

పత్తేపురం ఫ్లైఓవర్‌పై ట్రా‘ఫికర్’


ఫ్లైఓవర్‌పై నిలిచిన వాహనాలు

శంకర్‌పల్లి: మున్సిపల్ పరిధిలోని పత్తేపురం ఫ్లైఓవర్‌పై వాహనదారులు నిబంధనలు మరిచి ఇష్టానుసారంగా వెళ్లడంతో గుంతలు ఏర్పడి నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. గంటల తరబడి ఫ్లైఓవర్‌పై గంటల ట్రాఫిక్ జాం అవుతుంది. ఆర్అండ్‌బీ అధికారులు ముందు చూపు లేకపోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణం ఫ్లైఓవర్‌పై ఎక్కలన్నా... దిగాలన్నా క్రాసింగ్ వద్ద రోడ్డు చిన్నదిగా ఉండటంతో భారీ వాహనాలు లారీలు, టిప్పర్‌లు రోడ్డు వద్ద క్రాసింగ్ చేయాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉందని ప్రయాణీకులు వాపోతున్నారు. పెద్ద వాహనాలు క్రాసింగ్ అయ్యే సమయంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనికి తోడు అదే పరిసరాల్లో గుంతలు ఏర్పడి వాహనదారులు పడరాని పాట్లు పడుతున్నారు. కాగా, సంబంధిత అర్అండ్‌బీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వాహనదారులు ఫ్లైఓవర్‌పై ఎక్కే సమయంలో ఇష్టానుసారంగా వెళ్లడం వల్ల కూడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తడం జరుగుతుందని వాహనదారులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి ప్రయాణీకుల కష్టాలు గట్టెక్కే విధంగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.


అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనదారులు

బీఎస్పీ మండల అధ్యక్షుడిగా కుమార్

చేవెళ్ల: బహుజన సమాజ్ పార్టీని గ్రామాల్లో బలోపేతం చేసి బహుజన రాజ్యాధికారానికి కృషి చేయాలని ఆ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడు గాజుల గూడెం చందు, నియోజకవర్గం ఇన్‌చార్జి రాజమహేంద్రవర్మ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం బీఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల బీఎస్పీ మండల అధ్యక్షుడిగా మెకరం కుమార్‌ను ఎంపిక చేసి నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీ నిర్మాణం, ప్రచారంలో చురుగ్గా ప్రతి ఒక్కరు పాల్గొనాలని చెప్పారు. బీఎస్పీతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలుపించుకునే దిశగా పనిచేయాలన్నారు. ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ తన ఉద్యోగాన్ని వదులుకొని మనకోసం రాజకీయాల్లోకి వచ్చారని ఆయన స్ఫూర్తిగా మనమంతా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంగం విజయ్‌కుమార్, వెంకట్, నరేందర్, రాజు, నర్సింలు, మహేష్, నర్సింలు ఉన్నారు.

ధరణితో రైతులకు అన్యాయం

పీసీసీ ప్రధాన కార్యదర్శి శంకర్


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శంకర్

షాద్‌నగర్‌రూరల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వెబ్‌సైట్ రైతుల పాలిట దౌర్భాగ్యంగా మారిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలంలోని అన్నారం, జోగమ్మగూడ, రామేశ్వరం, చౌడమ్మగుట్ట తండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శంకర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత విద్యార్థుల బలిదానాలను చూసి చలించిపోయిన సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు, శాసనసభ్యులు కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. పాలకులు భూ దందాలు చేస్తూ ప్రజలను దోచుకు తింటున్నారని, ఇదేమని అడిగిన వారిపై అక్రమ కేసులను బనాయించి బెదిరిస్తున్నారని విమర్శించారు. ప్రజలందరు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, బాబర్‌అలీఖాన్, మోహన్, బాల్‌రాజ్‌గౌడ్, రఘు, కృష్ణారెడ్డి, రాజు, తిరుపతిరెడ్డి, శ్రీనునాయక్, అరుణ, రఘుగౌడ్, బొమ్మఅరుణ, నెహ్రూనాయక్, పాండునాయక్, నర్సింలు, రాయికల్‌శ్రీనివాస్, సురేష్, సీతారాం, వెంకటేష్, అశోక్, దాసు తదితరులు పాల్గొన్నారు.

రైతురాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఆ పార్టీ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి


సభ్యులకు నియామక పత్రం అందజేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలో రైతురాజ్యం రావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలంలోని పల్లుట్ట(చౌడమ్మగుట్ట)లో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఆరోపించారు. రైతు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడిగా కిషన్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాందాస్, ఉపాధ్యక్షుడిగా రమేష్, వినోద్, ప్రధాన కార్యదర్శులుగా మోహన్‌నాయక్, రాజునాయక్, సహాయ కార్యదర్శులుగా రాము, అరుణ్, శంకర్, రాజు, సహాయ కోశాధికారులుగా శేఖర్, రవి, శంకర్, రాజు, రాందాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో కృష్ణ, సంతోష్, శంకర్, సుమన్, రమేష్, శేఖర్, రవి, మోహన్, రాందాస్, కుమార్, గంగాధర్, రమేష్, అరుణ్, సంతోష్, భాస్కర్, రాము, గోపాల్, సుధాకర్, శ్రీరాం, రాము, రాజు, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి విరాళం


రవికాంత్‌రెడ్డిని అభినందిస్తున్న సంఘం నాయకులు

చేవెళ్ల: మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గుడిపల్లి రవికాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి ఆయన తన వంతుగా లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయులు చేసిన సేవలు మరువలేనివని చెప్పారు. ప్రతి ఒక్కరికి వారు ఆదర్శనీయులని తెలిపారు. అనంతరం గౌడ సంఘం నాయకులు రవికాంత్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి


బాధితుడు సంజీవను పరామర్శించిన నాయకులు

చేవెళ్ల: బోనాల పండుగలో దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, మానవ హక్కుల వేదిక హైదరాబాద్ కార్యదర్శి రోహిత్, జాతీయ అట్రాసిటి నిరోధక ఫోర్స్ రాష్ట్ర కార్యదర్శి పి. శంకర్, మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత చొక్కంపేట అంజనేయులు అన్నారు. ఆదివారం మల్కాపూర్‌కు వచ్చి బాధిత దళితుడు సంజీవను పరామర్శించారు. ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సర్పంచ్ శివారెడ్డి, అతని అనుచరులు దళితుడిపై దాడి చేయడమే కాకుండా కులంపేరుతో దూషించటం సరైన పద్ధతి కాదన్నారు. కారకుడైన సర్పంచ్ శివారెడ్డితో పాటు దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని ఆరోపించారు. అతని సర్పంచ్ పదవీని సైతం తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో దళిత యువరత్న మన్నెగూడెం వేణుగోపాల్, మాల సంక్షేమ సంఘం నా యకులు నర్సింలు, మధు, గ్రామస్తులు, తదితరు లు ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

షాబాద్: మండలంలోని తాళ్లపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన 1998–99 పదో తరగతి విద్యార్థులు అల్లవాడలో రాజ్యలక్ష్మి గార్డెన్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా అప్పటి ఉపాధ్యాయులు నర్సింహులు, యాదయ్య, హర్భజన్‌సింగ్, రాజశేఖర్, రాంరెడ్డి హాజరయ్యారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. 24 ఏళ్ల తర్వాత ఇలా కలుసుకోవడంతో ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మల్లేష్, ప్రవీణ్, జంగమ్మ, రవి తదితరులున్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ యాదమ్మ, తదితరులు

చేవెళ్ల: గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆలూరు సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీలు జి.యాదమ్మ, నరేందర్‌చారిలు అన్నారు. మండలంలోని ఆలూరులో ఆదివారం మండల పరిషత్ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. ఆలూరు మండలంలోనే పెద్ద గ్రామం కావటంతో ఇక్కడ అధిక నిధులు అవసరం ఉంటుందని చెప్పారు. మండల పరిషత్, జిల్లాపరిషత్ నిధులతో పాటు ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎంపీ రంజిత్‌రెడ్డిల సహకారంతో ప్రత్యేకంగా నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. గ్రామంలోని పలుకాలనీల్లో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లను వేస్తున్నామని అన్నారు. డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్, బీఆర్‌ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చంద్రశేఖర్, యూత్ సభ్యులు రవీందర్, రాజు, అశోక్, హైమాద్, జంగయ్య, నర్సింలు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



సమ్మెలో జీపీ కార్మికులు

కేశంపేట: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం 18వ రోజుకు చేరింది. ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలను అందించాలని ఈ సందర్భంగా జీపీ కార్మికులు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన కారోబార్లకు సహాయ పంచాయతీ కార్యదర్శి హోదాను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రాంచంద్రయ్య, రవి, పారేష, యాదయ్య, చంద్రయ్య, పద్మ, అలివేల, నర్సమ్మ, సాయమ్మ, బాలయ్య పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ పత్రం అందజేస్తున్న చంద్రశేఖర్

షాద్‌నగర్: సీఎం సహాయనిధి నిరుపేదలకు అండగా ఉంటుందని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని విఠ్యాలకు గున్న రాంచందయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం చేయాలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి నుంచి రూ.2.50లక్షల మంజూరు చేయించారు. మంజూరైన ఎల్‌ఓసీ పత్రాన్ని ఆదివారం చంద్రశేఖర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వాహబ్, నర్సింలు, మెయినోద్దీన్, రమేశ్, విజేందర్, శ్రీహరి, లింగం, నర్సింలు, రవి, గిరయ్య, శివ పాల్గొన్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణం



పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

కేశంపేట: మండలంలోని వేములనర్వలో యాచారం శ్రీకాంత్‌రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా అతని కుటుంబ సభ్యులు బస్టాండ్ నిర్మాణానికి ముందుకువచ్చారు. ఆదివారం శిధిలావస్థకు చేరిన బస్టాండ్ రేకులను తొలగించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రయాణీకుల సౌకర్యార్థం త్వరలోనే బస్టాండ్‌ను పూర్తి చేసి అందుబాటులోకి తేస్తామని వారు చెప్పారు. కార్యక్రమంలో జగన్మోహన్‌రెడ్డి, పర్వాత్‌రెడ్డి, మనోహర్‌గౌడ్, గోపాల్‌గౌడ్, గిరి, రాజు, మల్లేష్, కృష్ణ, శ్రీశైలం, శ్రవణ్, మురళి, ఎల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న జంగయ్య

షాద్‌నగర్: గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య సూచించారు. ఆదివారం పట్టణంలోని యమ్మీ హోటల్‌లో సీపీఐ నియోజకవర్గ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని అన్నారు. గ్రామాల్లోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. తద్వారా పార్టీ బలోపేతం అవుతుందన్నారు. మణిపూర్‌లో జరిగిన జాతుల ఉద్యమంలో మహిళలను వివస్త్రను చేసి అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే, వర్షాలకు చాలా ప్రాంతాల్లో నిరుపేదల గుడిసెలు కూలిపోయాయని, రోడ్లు కూడా ధ్వంసమయ్యాయన్నారు. ఈ నెల 25న రోడ్లకు మరమ్మతులు చేయాలని పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పర్వతాలు, నాయకులు జంగయ్య, శ్రీను, గోవింద్ నాయక్, షకీల్, గద్దం జంగయ్య, చెన్నయ్య, పవన్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం

జీపీ కార్మికులు 17రోజులుగా సమ్మె చేస్తుండడంతో గ్రామాలు చెత్తాచెదారంతో నిండి అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రజల ఇళ్లలోనే చెత్త పేరుకుపోయింది. హోటళ్ల నిర్వాహకులు, దుకాణాదారులు రోడ్ల పక్కన ఉన్న డంపర్ బిన్లలో వ్యర్థాలు వేస్తుండటంతో అవి నిండిపోయి రోడ్లపైకి వస్తున్నాయి. దీంతో సమీప ఇళ్లలో నివసించే ప్రజలు, వాహనదారులు దుర్గంధాన్ని భరించలేకపోతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పారిశుద్ధ్య లేమి తోడైతే విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి తమ డిమాండ్ల సాధనకు సానుకూలంగా స్పందించాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- సమ్మెలో పంచాయతీ కార్మికులు
- పడకేసిన పారిశుద్ధ్య నిర్వహణ
- పట్టించుకోని అధికారులు



మొయినాబాద్: సురంగల్ రోడ్డులో పేరుకుపోయిన చెత్త



చేవెళ్ల : ఆలూరులో ఓ కాలనీలో ఓపెన్‌గా ఉన్న మ్యాన్‌హోల్



కేశంపేట: రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త

చేవెళ్ల: గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకు దిగడంతో గ్రామాల్లో చెత్త పేరుకుపోయింది. చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్, షాబాద్ మండలాలకు చెందిన జీపీ కార్మి కులు సమ్మె చేస్తున్నారు. దీంతో పారిశుద్ధ్య సమస్య తీవ్రమైంది. వర్షాలు పడుతుండడంతో రోడ్లపై మురుగునీరు పారుతుంది. ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే కార్మికులు లేకపోవడంతో ఇళ్లలో చెత్త చెదారం పెరుకుపోతోందని ప్రజలు వాపోతున్నారు.

చేవెళ్ల మండలంలో....

మండలంలో మొత్తం 37 పంచాయతీలు ఉన్నాయి. దాదాపు 120 మందికి పైగా కార్మికులు ఉన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీ కార్మికుల చేత ప్రతి రోజు చెత్త సేకరణ, పారిశుద్ధ్య పనులు చేపడుతుంది. పల్లె ప్రగతి కార్యక్రమాలతో సైతం గ్రామాలు శుభ్రంగా మారుతున్నాయి. అయితే, ప్రస్తుతం కార్మికులు 17 రోజులుగా సమ్మె చేస్తుండడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. చెత్త సేకరణకు కార్మికులు రాకపోవడంతో ఇళ్లలోనే చెత్త పెరుకుపోతుంది. గ్రామాల్లో డ్రైనేజీ సమస్యలు ఉన్న చోట పట్టించుకునే వారు లేకపోవడంతో రోడ్లపైనే మురుగునీరు పారుతుంది. మండలంలోని ఆలూరు, అంతారం, బస్తేపూర్, మిర్జాగూడ, ఖానాపూర్, తదితర గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అసలే వానాకాలం వ్యాధులు బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: జీపీ కార్మికులు సమ్మెలో ఉండడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. గ్రామాల్లోని రోడ్ల పక్కన, వీధుల్లో చెత్తా చెదారం పేరుకుపోయింది. మొయినాబాద్ మండల కేంద్రంతో ఆయా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. అసలే వర్షాలు కురుస్తుండడంతో చెద్దా చెదారం పేరుకుపోయి గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాలువలు నిండిపోయినా శుభ్రం చేసేవారు లేరు. ఇదే పరిస్థితి కొనసాగితే రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పేరుకుపోతున్న చెత్త

మొయినాబాద్‌రూరల్: జీపీ కార్మికులు గత 17 రోజుల నుంచి సమ్మెలో పాల్గొంటుండటంతో గ్రామాల్లో పారిశుధ్యం పేరుకుపోయింది. ఓపెన్ డ్రైనేజీ, మురుగు కాలువలు రోడ్లపై చెత్త, ఇళ్ల పక్కనే పిచ్చి మొక్కలు ఉండడంతో గ్రామాలు దుర్గంధంగా తయారయ్యాయి. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మికులు తెగేసి చెబుతున్నారు.

దుర్గంధ భరితంగా..

కేశంపేట: జీపీ కార్మికులు 18 రోజులగా నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు గాను 26 గ్రామాల్లో కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు. దీంతో గ్రామాల్లో చెత్త సేకరణ లేకపోవడంతో ప్రజలు రోడ్ల పైనే వేస్తున్నారు. దీంతో దుర్గంధం భరించలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎక్కడి చెత్త అక్కడే?

షాబాద్: తమ డిమాండ్లను సాధన కోసం పంచాయతీ కార్మికులు సమ్మెబాట పట్టారు. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులు నిలిచిపోయాయి. రోడ్లపై ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. వీధులు కంపు కొడుతున్నాయి. అసలే వర్షాకాలం. ఇప్పటికే వ్యాధులు ప్రబలుతున్నాయి. ఏటా ఈ సమయంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించేది. ఈ సారి అలాంటి చర్యలేవీ కనిపించడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే వ్యాధుల తీవ్రత పెరిగే అవకాశముందని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది.

జీతాలు చెల్లించాలి



జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి 010 పద్ధతిన ట్రెజరీ ద్వారా జీతాలను చెల్లించాలి. మల్టీపర్పస్ విధానం రద్దు చేసి, కనీస వేతనాలను అమలు చేయాలి. ప్రతి కార్మికుడికి పది లక్షల బీమా సౌకర్యం కల్పించాలి. తమ డిమాండ్లను పరిష్కారించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తాం.

– రాంచంద్రయ్య, జీపీ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

వేతనాలు పెంచాలి



పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి. అప్పటి వరకు సమ్మె నిర్వహిస్తాం. ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలి

– నర్సింహులు, పంచాయతీ కార్మికుడు తాళ్లపల్లి, షాబాద్ మండలం

ప్రభుత్వం విఫలం



ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రంగా విఫలమయ్యింది. 17రోజులుగా సమ్మె చేస్తుంటే తమను ఎవరూ పట్టించుకోవడం లేదు. గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదు. మా డిమాండ్లను ప్రభుత్వం ఒప్పుకోకపోతే సమ్మెను మరింత తీవ్రం చేస్తాం.

– బద్రీనాథ్. పంచాయతీ కార్మికుడు, మహారాజ్‌పేట్, శంకర్‌పల్లి

మణిపూర్ ఘటన దేశానికే సిగ్గుచేటు

బీఎస్పీ నాయకులు శ్రీశైలం, వెంకటేశ్



నిరసన తెలిపుతున్న బీఎస్పీ నాయకులు

షాబాద్: మణిపూర్‌లో మహిళలపై అత్యాచారానికి పాల్పడి, నగ్నంగా ఊరేగించిన ఘటన దేశానికే సిగ్గుచేటని బీఎస్పీ చేవెళ్ల అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కర్రె శ్రీశైలం, మండల అధ్యక్షుడు మల్లీ వెంకటేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ ఘటనలను నిరసిస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో గిరిజన సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని మోదీకి గత మూడు నెలలగా మణిపూర్‌ను సందర్శించడానికి సమయం దొరకలేదని ఎద్దేవా చేశారు.మణిపూర్ ఘటన ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చ విమర్శించారు. కుకీ గిరిజన వర్గానికి భద్రత కల్పించి, ఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మణిపూర్‌లో దారుణానికి పాల్పడిన నిందితులను ఉరితీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మున్నూరు కాపు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రవికుమార్, మహేందర్, ప్రవీణ్‌కుమార్, రఘు తదితరులున్నారు.

నిధులు మంజూరు చేయండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న సంఘం సభ్యులు

శంకర్‌పల్లి: మేరు సేవా సమితి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆ సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలో తమ సంఘానికి 7–122–ఏ–1లో స్థలం ఉందని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మున్సిపల్ ఏఈతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. సంఘం భవన నిర్మాణం కోసం నిధులను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో శంకర దాసమయ్య మేరు సేవా సంఘం అధ్యక్షుడు రవికుమార్, ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, సంయుక్త కార్యదర్శి నాగలింగం, కోశాధికారి సంతోష్, కార్యనిర్వాహక సభ్యులు యుగేందర్, బద్రికుమార్ పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షుడిగా కుమార్

చేవెళ్ల: బహుజన సమాజ్ పార్టీని గ్రామాల్లో బలోపేతం చేసి బహుజన రాజ్యాధికారానికి కృషి చేయాలని ఆ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడు గాజుల గూడెం చందు, నియోజకవర్గం ఇన్‌చార్జి రాజమహేంద్రవర్మ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం బీఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల బీఎస్పీ మండల అధ్యక్షుడిగా మెకరం కుమార్‌ను ఎంపిక చేసి నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీ నిర్మాణం, ప్రచారంలో చురుగ్గా ప్రతి ఒక్కరు పాల్గొనాలని చెప్పారు. బీఎస్పీతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించుకునే దిశగా పనిచేయాలన్నారు. ఆర్‌ఎస్. ప్రవీణ్‌కుమార్ తన ఉద్యోగాన్ని వదులుకొని మనకోసం రాజకీయాల్లోకి వచ్చారని ఆయన స్ఫూర్తిగా మనమంతా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంగం విజయ్‌కుమార్, వెంకట్, నరేందర్, రాజు, నర్సింలు, మహేశ్, నర్సింలు ఉన్నారు.

పత్తేపురం ఫ్లైఓవర్‌పై ట్రా‘ఫికర్’



ఫ్లైఓవర్‌పై నిలిచిన వాహనాలు



అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనదారులు

శంకర్‌పల్లి: మున్సిపల్ పరిధిలోని పత్తేపురం ఫ్లైఓవర్‌పై వాహనదారులు నిబంధనలు మరిచి ఇష్టానుసారంగా వెళ్లడంతో గుంతలు ఏర్పడి నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. గంటల తరబడి ఫ్లైవర్‌పై గంటల ట్రాఫిక్ జాం అవుతుంది. ఆర్‌అండ్‌బీ అధికారులు ముందు చూపు లేకపోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణం ఫ్లైఓవర్‌పై ఎక్కలన్నా... దిగాలన్నా క్రాసింగ్ వద్ద రోడ్డు చిన్నదిగా ఉండటంతో భారీ వాహనాలు లారీలు, టిప్పర్‌లు రోడ్డు వద్ద క్రాసింగ్ చేయాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉందని ప్రయాణీకులు వాపోతున్నారు. పెద్ద వాహనాలు క్రాసింగ్ అయ్యే సమయంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనికి తోడు అదే పరిసరాల్లో గుంతలు ఏర్పడి వాహనదారులు పడరాని పాట్లు పడుతున్నారు. కాగా, సంబంధిత అర్‌అండ్‌బీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వాహనదారులు ఫ్లైఓవర్‌పై ఎక్కే సమయంలో ఇష్టానుసారంగా వెళ్లడం వల్ల కూడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తడం జరుగుతుందని వాహనదారులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి ప్రయాణీకుల కష్టాలు గట్టెక్కే విధంగా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

ధరణితో రైతులకు అన్యాయం

పీసీసీ ప్రధాన కార్యదర్శి శంకర్



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శంకర్

షాద్‌నగర్‌రూరల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వెబ్‌సైట్ రైతుల పాలిట దౌర్భాగ్యంగా మారిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలంలోని అన్నారం, జోగమ్మగూడ, రామేశ్వరం, చౌడమ్మగుట్ట తండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శంకర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత విద్యార్థుల బలిదానాలను చూసి చలించిపోయిన సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు, శాసనసభ్యులు కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. పాలకులు భూ దందాలు చేస్తూ ప్రజలను దోచుకు తింటున్నారని, ఇదేమని అడిగిన వారిపై అక్రమ కేసులను బనాయించి బెదిరిస్తున్నారని విమర్శించారు. ప్రజలందరు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, బాబర్‌అలీఖాన్, మోహన్, బాల్‌రాజ్‌గౌడ్, రఘు, కృష్ణారెడ్డి, రాజు, తిరుపతిరెడ్డి, శ్రీనునాయక్, అరుణ, రఘుగౌడ్, బొమ్ముఅరుణ, నెహ్రూనాయక్, పాండునాయక్, నర్సింలు, రాయికల్‌శ్రీనివాస్, సురేష్, సీతారాం, వెంకటేష్, అశోక్, దాసు తదితరులు పాల్గొన్నారు.

రైతురాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఆ పార్టీ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి



సభ్యులకు నియామక పత్రం అందజేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలో రైతురాజ్యం రావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలంలోని పల్గుట్ట(చౌడమ్మగుట్ట)లో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పాలనలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఆరోపించారు. రైతు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడిగా కిషన్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాందాస్, ఉపాధ్యక్షుడిగా రమేష్, వినోద్, ప్రధాన కార్యదర్శులుగా మోహన్‌నాయక్, రాజునాయక్, సహాయ కార్యదర్శులుగా రాము, అరుణ్, శంకర్, రాజు, సహాయ కోశాధికారులుగా శేఖర్, రవి, శంకర్, రాజు, రాందాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో కృష్ణ, సంతోష్, శంకర్, సుమన్, రమేష్, శేఖర్, రవి, మోహన్, రాందాస్, కుమార్, గంగాధర్, రమేష్, అరుణ్, సంతోష్, భాస్కర్, రాము, గోపాల్, సుధాకర్, శ్రీరాం, రాము, రాజు, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి విరాళం



రవికాంత్‌రెడ్డిని అభినందిస్తున్న సంఘం నాయకులు

చేవెళ్ల: మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గుడిపల్లి రవికాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి ఆయన తన వంతుగా లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయులు చేసిన సేవలు మరువలేనివని చెప్పారు. ప్రతి ఒక్కరికి వారు ఆదర్శనీయులని తెలిపారు. అనంతరం గౌడ సంఘం నాయకులు రవికాంత్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి



బాధితుడు సంజీవను పరామర్శించిన నాయకులు

చేవెళ్ల: బోనాల పండుగలో దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, మానవ హక్కుల వేదిక హైదరాబాద్ కార్యదర్శి రోహిత్, జాతీయ అట్రాసిటి నిరోధక ఫోర్స్ రాష్ట్ర కార్యదర్శి పి. శంకర్, మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత చొక్కంపేట అంజనేయులు అన్నారు. ఆదివారం మల్కాపూర్‌కు వచ్చి బాధిత దళితుడు సంజీవను పరామర్శించారు. ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సర్పంచ్ శివారెడ్డి, అతని అనుచరులు దళితుడిపై దాడి చేయడమే కాకుండా కులంపేరుతో దూషించటం సరైన పద్ధతి కాదన్నారు. కారకుడైన సర్పంచ్ శివారెడ్డితో పాటు దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని ఆరోపించారు. అతని సర్పంచ్ పదవీని సైతం తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో దళిత యువరత్న మన్నెగూడెం వేణుగోపాల్, మాల సంక్షేమ సంఘం నా యకులు నర్సింలు, మధు, గ్రామస్తులు, తదితర లు ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

షాబాద్: మండలంలోని తాళ్లపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన 1998–99 పదో తరగతి విద్యార్థులు అల్లవాడలో రాజ్యలక్ష్మి గార్డెన్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా అప్పటి ఉపాధ్యాయులు నర్సింహులు, యాదయ్య, హర్భజన్‌సింగ్, రాజశేఖర్, రాంరెడ్డి హాజరయ్యారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. 24 ఏళ్ల తర్వాత ఇలా కలుసుకోవడంతో ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మల్లేష్, ప్రవీణ్, జంగమ్మ, రవి తదితరులున్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ యాదమ్మ, తదితరులు

చేవెళ్ల: గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆలూరు సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీలు జి.యాదమ్మ, నరేందర్‌చారిలు అన్నారు. మండలంలోని ఆలూరులో ఆదివారం మండల పరిషత్ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా అభివృద్ధి జరిగిందన్నారు. ఆలూరు మండలంలోనే పెద్ద గ్రామం కావటంతో ఇక్కడ అధిక నిధులు అవసరం ఉంటుందని చెప్పారు. మండల పరిషత్, జిల్లాపరిషత్ నిధులతో పాటు ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎంపీ రంజిత్‌రెడ్డిల సహకారంతో ప్రత్యేకంగా నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. గ్రామంలోని పలుకాలనీల్లో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లును వేస్తున్నామని అన్నారు. డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్, బీఆర్‌ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చంద్రశేఖర్, యూత్ సభ్యులు రవీందర్, రాజు, అశోక్, హైమాద్, జంగయ్య, నర్సింలు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.